నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | మార్చి 09, 2024 | www.navatelangana.com

దేవాలయాల్లో భక్తులు పూజలు

నవతెలంగాణ -మహమ్మదాబాద్



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో తెల్ల వారుజాము నుంచే భక్తులు ఉప వాసాల దీక్షతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో శివాలయాలులో శివనామ స్మరణంతో మారు మోగాయి. రాత్రి కి శివనామ స్మరణం చేస్తూ జాగరణలు చేశారు.

ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

- గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

నవతెలంగాణ-గండీడ్



గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం పగిడ్యాల్ గ్రామంలో 5 లక్షల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్యపు రెడ్డి, అంజిలయ్య, మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి, మహేందర్, నారాయణ,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిష్టన్న ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రామ్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కె కిష్టన్న ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు.శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో కే కిష్టన్న 18వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా కె కిష్టన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 1985 వరకు సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శిగా పనిచేశారన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకులను అరెస్టులు చేశారన్నారు. అందులో భాగంగా ఈ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండే సీపీఐ(ఎం) నాయకత్వాన్ని అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందన్నారు.ప్రజా పోరాటాలను అణచివేసేందుకు 20 నెలల పాటు రాజమండ్రి జైల్లో కిష్టన్నను పెట్టిందన్నారు.20 సంవత్సరాల పాటు కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి సర్పంచ్ గా పనిచేసి గ్రామాన్ని ఆదర్శంగా తయారు చేశారన్నారు. ఉపాధ్యాయ రంగ అభివృద్ధి కోసం జిల్లాలో కరువులు వచ్చినప్పుడు అంబలి కేంద్రాలు నిర్వహణలో కీలక పాత్ర పోషించారన్నారు. అనేక ఒడిదుడుకులు వచ్చిన పార్టీ పద్ధతుల్లో చివరి వరకు కొనసాగాడని వారన్నారు. ఆయన ఆశయ సాధనకు సీపీఐ(ఎం) పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు వి పద్మ,జి రాజ్ కుమార్, నాయకులు గాలెన్న, సురేష్,భాస్కర్ ,రాము, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ క్రియేటర్ అవార్డు 2024 ఈవెంట్ కి పాలమూరు వాసి ఎంపిక

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశం మొత్తం 130 మందిని ఎంపిక చేయగా అందులో తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది మాత్రమే ఎన్నికయ్యారు. 4 హైదరాబాద్ వారు కాగా ఒక్కరు పాలమూరు వాసి మఠం మయూర్ నాథ్. ఐటీ అంటే మెట్రో నగరాలు కాకుండా చిన్నటూర్లకు పాకిందనడనికి మయూర్ నాథ్ ఎంపికే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో 8వ తేదీ ఢిల్లీలో జీ20 సమ్మిట్ కోసం ప్రత్యేకంగా నిర్మించిన భారత మండపంలో జరుగుతుందన్నారు.అన్ని దీనికి ముఖ్య అతిదిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హజరు కానున్నట్లు మయూర్ నాథ్ తెలిపారు.

దేవాలయాల్లో భక్తులు పూజలు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులు శివనామ స్మరణముతో దేవాలయాలు కిటకిటలాడాయి శుక్రవారం బాలా నగర్ మండల పరిధిలోని ఉడి త్యాల.,చిన్నరేవెల్లి, పెద్ద రేవెల్లి, రాజాపూర్. కుచర్కల్, చెన్నవెల్లి, బాలానగర్ గ్రామాలలో భక్తులు శివనామ స్మరణముతో కితకితలు శుక్రవారం ఉప వాసాలతో సాయంత్రం 5 గంటల వరకు భక్తిశ్రద్ధలతో ఉండే పూజలు నిర్వహించారు.

పోస్టుమార్టం గది కొరకు మరమ్మతులు.,



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం గది లేకపోవడం వల్ల ఆరుబయట పోస్టుమార్టం నిర్వహించ చారు. ఇటి విషయంపై మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వనపర్తి జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్ ,గత నెలలో ఆస్పత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆస్పత్రికి పోస్టుమార్టంగాడి యొక్క ఆవశ్యకతను గుర్తించారు. గతంలో మృతుల పోస్టుమార్టం ఆత్మకూరు పట్టణ శివారులోని ముళ్లపదల్లో నిర్వహించేవారు. అనంతరం పాత భవనంలో పోస్టుమార్టం నిర్వహించారు. ఇటీవల పాత భవనం కూలగొట్టడంతో ఆరు బయటనే పోస్టుమార్టం చేయవలసి వచ్చిందన్నారు. ఇట్టి ఆస్పత్రికి మృతుల పోస్టుమార్టం ఆత్మకూరు మండలం మరియు చుట్టుపక్కల మండలాలైనా చిన్నచింతకుంట, మదనాపురం ,నర్వ అమరచింత ప్రాంతాలలో మృతి చెందిన సందర్భరాలున్నాయి. ఈవిషయాన్ని గుర్తించిన కలెక్టర్ పోస్టుమార్టం కొరకు గదిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆవరణలో ఉన్న పరీక్షల భవనాన్ని అందులో గల రూములను విడదీసి పోస్టుమార్టం కొరకు మరమ్మతులు నిర్వహించారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మార్చి 8న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు శుక్రవారం దీవిటి పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గరఅంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను ఉద్దేశించి వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శ నల్లవెల్లి గురుమూర్తి లు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం తర్వాత యంత్రాలు రావడం యంత్రాలతో పోటీపడి కార్మికులు పనిచేయాల్సి రావడం గాలి వెలుతురు లేని రూముల్లో పనిచేయాల్సి రావటం పురుషుల జీతంలో సగం స్త్రీలకు, బాల కార్మికులకు ఇవ్వడం జరిగేది. 14 నుంచి 18 గంటల పని ఉండేది. దీనికి వ్యతిరేకంగా 1820లో ఇంగ్లాండ్లో రెడీమేడ్ దుస్తుల ఫ్యాక్టరీలలో కుట్టు పని చేసే మహిళలు సమ్మె చేశారు. మెరుగైన పని పరిస్థితులు ,వేతనాల పెంపు, పని గంటల తగ్గింపు కోసం పెద్ద ఎత్తున సమ్మె చేశారు. 1857లో మార్చి 8న న్యూయార్క్ నగరంలో బట్టల మిల్లు కార్మికులు సమ్మె చేశారు. మెరుగైన పని పరిస్థితులు, వేతనాల పెంపు, పని గంటల తగ్గింపుతో పాటు, మహిళలకు ఓటు హక్కు కావాలని పెద్ద ఎత్తున సమ్మె జరిగింది. 13 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మహిళా కార్మికులపై నిర్బంధంగా తలుపులు మూసి రూమ్ లో వేసి కాల్పులు జరిపి 146 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఇలాంటి సంఘటనలు 1907లో జర్మనీలో అంతర్జాతీయ మొదటి మహిళా సదస్సు జరిగింది. 1910 లో రెండవ అంతర్జాతీయ సదస్సు 17 దేశాల నుండి వంద మంది ప్రతినిధులతో జరిగింది. ఈ సదస్సు నుంచి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని పిలుపునిచ్చారు. 19 17లో సోషలిస్ట్ రష్యాలో విప్లవం విజయవంతం అయ్యాక ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చింది. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది. కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు మహిళా కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించారు. మన దేశంలో శ్రమను గుర్తించాలని , మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలన్నారు. ఈ సభలో భాను ప్రసాద్, గోపాల్ మహిళా సంఘం నాయకులు అనసూయ, మంగమ్మ, నరసమ్మ ,ఖాదర్ ,ఆసియా, ఫాతిమా , రంజాన్, బి అనసూయ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్ : ఒక సమాజ అభివృద్ధి ఆ సమాజంలో మహిళకు ఉన్నటువంటి స్థానాన్ని బట్టి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా టి.ఎస్‌యూటీఎఫ్ మహిళా సబ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కె.జీబీవి పాఠశాలలో చైతన్య సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని,లింగ వివక్షలేని, అసమానతలు లేని సమాజ స్థాపనకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపట్టాలని అందుకోసం అభ్యుదయ శక్తుల పోరాటాలు కొనసాగుతూనే ఉండాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి. జయంతి మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి మహిళలు కావున మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కె. జి. బి. వి ల్లో చదివే బాలికలు అత్యున్నతమైన ప్రతిభను కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న వివక్షతలను తిప్పికొట్టాలని అన్నారు.ఈ సమావేశం లో టిఎస్ యు. టి.ఎఫ్‌జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె.రవికుమార్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కిష్టయ్యలు మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ సాధించడంతో పాటు మహిళా సాధికారత ముఖ్యమైన అంశమని స్వేచ్ఛ, సమానత్వ సాధనకు ఈ మహిళా దినోత్సవాలు ఉత్ప్రేరకాలు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టి. ఎస్. యు. టి. ఎఫ్ మహిళా సభ్యులు సునిత, రాధమ్మ, రుకియా సుల్తానా, ప్రశాంతి, జిల్లా కార్యదర్శులు హేమంత్ కుమార్, అజయ్ లు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : పురుషాధిక్య సమాజంలో సాంప్రదాయాల పేరుతో మహిళల స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్న కట్టుబాట్లు లేని కొత్త వ్యవస్థ కై మహిళలోకం ఉద్యమించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ విభాగాల మహిళా కార్మికులతో శ్రామిక మహిళ ఏఐటీయూసీ పతాకం ఆవిష్కరించి,ర్యాలీ నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ మహిళా కార్మికులకు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ,తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్,ఏఐటియుసి ఆసుపత్రి బ్రాంచ్ నేతలు, మహిళా కార్మికులు వసంత, దేవి,రేణుక,వెంకటమ్మ ,ఎల్లమ్మ, నాగలక్ష్మి, అలివేల, వరలక్ష్మి, మంగమ్మ, సత్యమ్మ జ్యోతి, కవిత, లక్ష్మి,అరుణ,సంధ్య, లక్ష్మమ్మ ,మమత, అనిత, భాగ్యలక్ష్మి, సుధా,జ్యోతి,నిర్మల,చెన్నయ్య, మొగులన్న,రంగన్న, బాలకోటి, దేవానంద్, రామకృష్ణ, లోకేష్,భీమయ్య, అంజి,మహేష్, యాదగిరి,నైసన్, యాదయ్య లతో పాటు మహిళా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : మహిళల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు సౌకర్యాలు అమలుకు నోచుకోవడం లేదని హరిద్వార్, జిల్లా కార్యదర్శి పద్మ అన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు రాజ్యాంగ హక్కులు చట్టాలు అమలు తదితర అంశాలపై జిల్లా సదస్సు టి.పి.ఎస్.కె జిల్లా కార్యదర్శి వి.కురుమూర్తి అధ్యక్షతన రెడ్ క్రాస్ బిల్డింగ్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి వి.పద్మ మాట్లాడుతూ రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు, సౌకర్యాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. మహిళా బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన అమలకు నోచుకోకుండా బి.జె.పి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. మహిళల పైన నిత్యము అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్ లోని అత్రాస్ ఘటనలో దళిత మహిళ మనిషాను నల్గురు హత్యాచారం చేసి హత్య చేశారు. మణిపూర్ లో ఆదివాసీ స్త్రీలను నగ్నంగా నడిబజారులో ఊరేగించారన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ముస్లిం మహిళా బిల్కిస్ భానో ను హత్యాచారం చేసి, 14 మంది కుటుంబ సభులని హత్య చేసిన 11 మంది బ్రాహ్మణ నిందితులను జీవిత కారాగార శిక్ష అమలు చేయాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన గత పది సంవత్సరాల నుంచి మహిళలపై అత్యాచారాలు నిరంతరం చేస్తున్నారు.మనువాద సంస్కృతిని అమలు చేస్తున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ కవి పరిమల్ మాట్లాడుతూ శ్రామిక మహిళలు వంటింటి పనులు తోపాటు బయటి కులీ పనులు చేసి కుటుంబ భారాన్ని మోస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని అన్నారు. మహిళ లపట్ల లింగ వివక్ష ఉందన్నారు.దీనికోసం మహిళలు చైతన్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు శ్యామల, గౌసియా,జ్యోతి, అంజమ్మ,సుమిత్ర,కృష్ణవేణి మరియు మృతంజయరాజు, కుర్మయ్య బాలచంద్రుడు,ఖాదరయ్య,నరసింహ, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల జీతాల పట్ల హరీష్ రావు వ్యాఖ్యలు అక్షేపనీయం అభ్యంతరం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉద్యోగుల జీతాల బూచి చూపి, రైతులను రెచ్చగొట్టేటట్లు మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు రైతుబంధు డబ్బులు ఆపి ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తారా? అంటూ చేసిన వ్యాఖ్యలు అక్షేపనీయమని, తీవ్ర అభ్యంతరకరం అని ఇట్టి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ అన్నారు.టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్యలు మాట్లాడుతూ ఉద్యోగులు నెలరోజుల పాటు పనిచేసిన తర్వాత నెల మొదటి తేదీన వేతనాలు పొందడం ఉద్యోగుల హక్కు అని, తెలంగాణ ప్రభుత్వం 2019 నుండి ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీన వేతనాలు చెల్లించకుండా 15వ తేదీ వరకు వేతనాలు చెల్లించడం గత ప్రభుత్వం చేసిన ఘోరతప్పిదమని, నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం మార్చి నెలలో మొదటి తేదీన వేతనాలు చెల్లించినందుకు ప్రతిపక్షంగా అభినందించాల్సింది పోయి ఉద్యోగులకు రైతులకు మధ్య తగాదా సృష్టించేటట్లుగా హరీష్ రావు వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. గతంలో వారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగుల వేతనాలు, పెండింగ్ బిల్లులు ఏరియర్స్ తదితర బకాయిలను వెంటనే విడుదల చేయాలని అనేకసార్లు హరీష్ రావు విన్నవించిన పరిష్కరించకపోగా, అట్టి పెండింగ్ బిల్లులు నేటికీ ఈ కుబేర్లో పేరుకుపోయి ఉద్యోగులకు అందలేదని అన్నారు. సీపీఎస్ ఉద్యోగ ఉపాద్యాయులకు డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలు గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి సకల జనుల సమ్మెలో కీలక



పాత్ర పోషించి తెలంగాణ సాధనలో తమ వంతు పాత్ర నిర్వహించిన ఉద్యోగుల జీతాల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలన్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బకాయి బిల్లులను విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం తీర్మానించింది.రేపు ఎల్లుండి(మార్చి 9,10 తేదీలలో) హైదరాబాదులో జరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ మహబూబ్నగర్ జిల్లా సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి భాస్కర్, జిల్లా కార్యదర్శులు అజయ్, కిష్ట్యానాయక్, హేమంత్ కుమార్, మన్యం కృష్ణయ్య,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్ గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సృజన తదితరులు పాల్గొన్నారు.

సమానత్వంలో - అసమానతలు

ఆడవారిపై ఎందుకు కక్ష - నాడు ఎవరు చూపిరి వివక్ష
అంబరాన్ని అందగలదు - అవకాశం అందిస్తే చాలు
మాతృస్వామ్య వ్యవస్థలో - మహిళ రాజ్యమేలింది
పురుషులతో సమానంగా ప్రతిభ తాను చూపింది
అభివృద్ధి పథంలోనా అడుగులు జత కలిపింది
అవని లోన సగం నీవు అభివృద్ధిలో సగం నీవు
నీవు లేని జగం లేదు నీవు లేని జననం లేదు
నీవు లేనిదే బ్రతుకు లేదు నీదు శ్రమకు విలువ లేదు
నీకు రక్షణ లేనే లేదు నీ చమట చిందకుండా
వ్యవసాయమే సాగు కాదు నిత్య మానభంగాలు
ఎటు చూసిన రోధనలు ఎద ఎదలో వేధనలు
లెక్కలేని గాధలు యువతులంత కదలాలి
పిడికిలెత్తి సాగాలి భయం లేని భవిత కొరకు
ప్రగతిశీల శక్తులంత ప్రతిన భూని నడవాలి
మీవెంట మేమున్నామని జాతిని జాగృతం చేయగా
జగతికి వెలుగులు పంచగా యువకులంత కదలాలి
మా జన్మలకే జన్మనిచ్చే జననిని
కనుపాపలా కాపాడుకుంటామని
అంతర్జాతీయంగా జరుపుకునే
మహిళా దినత్సవ సందర్భంగా
చేస్తున్నాం ఇదే మా ప్రతిజ్ఞ.

లలితా భీమయ్య
వనపర్తి



సీఎం పై అరుణమ్మ మాటలు సత్యదూరం

- ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి చరిత్ర
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబ్ నగర బిడ్డ వేముల రేవంత్ రెడ్డి పై బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు చేసిన ఆరోపణలు సత్యదూరమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎం వి ఎస్ మైదానంలో జరిగిన కాంగ్రెస్ సభను చూసి వచ్చిన ప్రజలను చూసి ఓర్వలేని బిజెపి పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు అన్నారు.భారత ప్రధాని ఒక తెలంగాణకే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాలకు పెద్దన్న అవుతారని గుర్తు చేశారు.మన భారత ప్రజాస్వామ్యం ప్రకారం ఒక ప్రధానికి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాగతం పలికి రాష్ట్ర సమస్యలు విన్నవించడం తప్పు ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు.రాష్ట్రంలో బిజెపి



టీఆర్ఎస్ పార్టీలు ఒకటే అనడానికి గత పది సంవత్సరాల పనులు జరిగిన అవినీతి కవిత లిక్కర్ కేసులో కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోకపోవడం ఈ బంధానికి బలం చేకూరుస్తుందని వారు తెలిపారు.అరుణమ్మ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోని జెడ్పిటిసిగా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన విషయాలు అప్పుడే మర్చిపోయావా అంటూ వారు అన్నారు.మీ పార్టీ కున్న ఎనిమిది స్థానాలు మీ దోస్తు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తున్నారని ప్రచారానికి మీరు సమాధానం చెప్పాలని తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలను కూలుస్తున్న చరిత్ర ఒక బిజెపికి చెందుతుందని వారు అన్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క సీటు కూడా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి రావని ఉత్తర భారతంలో కూడా బిజెపి అసలు రూపం బయటపడిందని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు మహిళపై 86శాతం రేప్ కేసులు జరుగుతున్నాయన్నారు. క్రైమ్ రేటు బాగా పెరిగిందని అన్నారు.ఒక బీసీ వ్యక్తి ప్రధానమంత్రి అయితే ఈ పది సంవత్సరాల కాలంలో 42 వేల బ్యాక్ లాక్ పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదని వారు ప్రశ్నించారు. బీసీలపై బిజెపికి ప్రేమ ఉంటే దేశవ్యాప్తంగా కులగణంకాలు చేపట్టాలని వారు విశౌట్ పలికారు.పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు నిత్యవసర ధరలు ఎవరు మీరు సమాధానం చెప్పాలని తెలిపారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో మొత్తం సీట్లు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సొంతంగా సీట్లు సాధించి అధికారంలోకి వస్తుందని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్టీసెల్ కరీంనగర్ శేఖర్ నాయక్, మాజీ మహిళా విభాగం అధ్యక్షురాలు బి అనిత, మీడియా సెల్ కన్వీనర్ సిజెబెనర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

9న సీపీఐ శిక్షణా తరగతులు



నవ తెలంగాణ - ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గం భారత కమ్యూనిస్ట్ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు మార్చి 9 ,10 రెండు రోజులు పాటు అమరచింత మండలం కొంకనోని పల్లి. గ్రామంలో ఉన్న నిర్వహిస్తున్నమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, జిల్లా కార్యదర్శి కె విజయ రాములు. నియోజవర్గం కార్యదర్శి ఎ.అబ్రహం అన్నారు. శిక్షణ తరగతుల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విధానాలపై చర్చించేందుకు గ్రామాలలోని ముఖ్య కార్యకర్తలతో రాజకీయ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.నియోజవర్గం పార్టీ సభ్యులు ప్రతి పార్టీ సభ్యులు.10:00 గంటలకు హాజరు కావాల్సిందిగా వారు తెలిపారు.

తిరుపతి రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ దేవాలయంలో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్న ఎనుముల తిరుపతిరెడ్డి నిన్న రాత్రి చాతిలో నొప్పి రావడంతో హైదరాబాద్ హాస్పిటల్ లో చేరడం జరిగిందని వారు త్వరగా కోలుకోవాలని అంజనేయ స్వామిని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ పూజలు చేశారు. ఈ దేవాలయానికి వనపర్తి లో ఉన్నప్పుడు ఆయన వచ్చేవారని ఆయన తెలిపారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్ కౌన్సిలర్ పరశురాం భాస్కర్ వినోద్ దేవాలయ ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

స్త్రీని గౌరవించే సమాజమే అభివృద్ధి..

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సింగిరెడ్డి వాసంతి



నవ తెలంగాణ : వనపర్తి

ఏ సమాజం, ఏ జాతి, ఏ సంస్కృతి స్త్రీకి సముచిత స్థానం ఇస్తుందో ఆ సమాజం, ఆజాతి, ఆ సంస్కృతి అభివృద్ధి పథంలో ఉంటుందని బీఆర్‌యస్ రాష్ట్ర నాయకురాలు సింగిరెడ్డి వాసంతి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన ఇంటి వద్ద మహిళా దినోత్సవం సందర్భంగా వాసంతి, నాగణమొని నాగమ్మ, నందిమల్ల శారద, ఉంగ్లమ్ అలేఖ్య తిరుమల్, మున్సిపల్ కార్మికురాలు, విశ్రాంత ఉపధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ స్త్రీలను అన్ని రంగాలలో ప్రోత్సహించిన దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు కదిలాయని అన్నారు. ప్రభుత్వాలు మహిళలకు స్వయం ప్రతిపత్తినీ కల్పించి ఉపాధి అవకాశాలు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎం.పద్మమ్మ, డి.బాగ్యమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు సింగమ్మ, భారతమ్మ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బి.ఆర్. యస్ మహిళా నాయకురాలు ఎస్.నాగమ్మ నందిమల్ల శారద, కౌన్సిలర్ ఆంగ్లం అలేఖ్య తిరుమల్, సాయిలీల, కవిత, జయశ్రీ, నాయకులు నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, తిరుమల్, జోహెబ్,అణపటి.రాము,శ్రీను, సత్యం పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి :ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సమస్యల పరిష్కరించాలని వనపర్తి జిల్లా ఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రానిక ఇవ్వడానికి వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో ఆయన సతీమణికి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆత్మకూరు పట్టణంలో చాలా సంవత్సరాల నుండి డిగ్రీ కళాశాల నందు అదనపు గదులు నిర్మాణం నతనడకన కొనసాగుతున్నాయి, కావున వాటిని త్వరగా పూర్తి చేయాలని కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలన్నారు. జ్కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల అడవుల నుంచి వివిధ విషయ పురుగులు కాలేజీలోకి రావడం జరుగుతుందన్నారు. కావున కాంపౌండ్ వాల్ త్వరగా పూర్తి చేయాలన్నారు.నీటి సౌకర్యం కల్పించాలని ,అలాగే అభివృద్ధి పరచడం కోసం ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ, మహేందర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు ఘన సన్మానం



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోలీస్ స్టేషన్ నందు మహిళా పోలీస్ సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో ఆదర్శమని ఆత్మకూర్ సర్కిల్ సిఐ శివకుమార్ మరియు ఎస్ఐ నరేందర్ అన్నారు. లిప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బంది పుష్ప, రాణి ,సువర్ణ మరియు నాగవేని గార్లను శాలువాలతో సత్కరించి మిఠాయిలు పంచి అభినందించారు.అనంతరం మాట్లాడుతూ వారు ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలి



పానగల్:కెఎల్ఐ, భీమ కాల్వ కింద ఆయకట్టు దారులకు నీటి విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవా రం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ రైతుసంఘం జిల్లా నాయకులు జములయ్య మాట్లాడుతూ కెఎల్ఐ, భీమ కల్వ కింద రైతులు వందలాది ఎకరాల వివిధ రకాల పంటలుసాగు చేశారన్నారు. నీటి విడుదల బంద్ కావడంతో వేసిన పంట చేతికొచ్చే సమయంలో ఎండిపోయి పరిస్థితి ఉందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కాలువల కింద పంటను రక్షించడానికి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రెండు మూడు రోజులు నీటి విడుదల చేయకపోతే పెద్ద ఎత్తునంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాల్ని కొనసాగిస్తామని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల రైతు సంఘాల నాయకులు మల్లేష్, శేఖర్ భీమయ్య భగవంతు, సింగిల్ ఇండో డైరెక్ట్ బీలియన్ నాయక్ ,బాబు నాయక్, రైతు సంఘం నాయకులు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రజా పోరాటాలు ఉధృతం చేద్దాం

- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

నవతెలంగాణ - పానగల్

రేమద్దుల గ్రామం సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం పార్టీ నాయకులు భగత్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం మతం ప్రాంతం ఆధారంగా ప్రజల మధ్య చీలికలు చేస్తూ పరిపాల కొనసాగిస్తుందని ప్రశ్నించిన వారిపై ఉప చట్టాల కింద కేసు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు దళితులు ముస్లింలు క్రిస్టియన్లు అంబేద్కరిస్ట్ లు కమ్యూనిస్టులు అణగారిన వర్గాలు మహిళల పైన దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలకు పాల్పడుతున్నారని అన్నారు అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలు కూడా కొట్టి ఉద్యోగులను మోసం చేశారన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పజెప్పి ప్రైవేట్ రంగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు చివరికి రాజ్యాంగానికి ప్రమాదం ఉంచి ఉందని ప్రాచీన భారత మను ధర్మ శాస్త్రాన్ని తిరిగి అమలు పరిచేందుకు బిజెపి సంగు పరివార శక్తులు ప్రయత్నిస్తున్నారని అన్నారు 400 సీట్లతో మేమే అధికారంలోకి వస్తున్నామని అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని అన్నారు దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు లౌకిక శక్తులు బలపడుతున్నాయని బిజెపి ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు విసుగు చెందారని కాబట్టి లౌకిక విలువలతో కూడిన ఇండియా కూటమిని దాన్ని భాగస్వామ్య పక్షాలను గెలిపించి భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడుకునేందుకు రాబోయే పార్లమెంటు ఎన్నికల కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎం వెంకటయ్య జి వెంకటయ్య ఎం ఆంజనేయులు ఎండి కాజా వి భాస్కర్ ఎం బాలకృష్ణయ్య బాలకిషన్ కిష్టయ్య చిట్యాల రవి తదితరులు పాల్గొన్నారు



పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ : వనపర్తి

"పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ ... ఆమె చల్లని ఒడిలో మొదలైంది మన జన్మ. మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా " అని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. మహిళలందరికీ ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటన విడదల చేశారు. దేవుడు ప్రతి జీవికి ప్రతి సమయంలో అందుబాటులో ఉండలేనని అని ప్రాణులలో అద్భుతమైన అమ్మను సృష్టించి ఇచ్చాడన్నారు. ఆ అమ్మ ఒక అమ్మతనం వరమై పొందిన గొప్ప జన్మ ఆడజన్మ అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. లోకంతో పాటు మనం అనుకుని ఈ రోజు, ఆరోజు అని ఉత్సవాలు చేసుకోవడమేగానీ, అసలు ప్రతిరోజూ,ప్రతి గడియ అమ్మ ప్రసాదించిన జీవితమే మనదని, సృష్టే అమే అయినప్పుడు ఇంక అంతా ఆమెదే అవుతుందని అని అన్నారు. అమ్మ ఎన్నో రూపాలలో మన ముందు నిత్యం కనిపిస్తున్నదన్నారు. అమ్మ బిడ్డ కు జన్మనిచ్చి, అక్కగా, చెల్లిగా ఒకరికి భార్యగా చేరి, ఆ ఇంటి కోడలిగా ఒదిగి, వదినగా బంధువుగా కీర్తి పొంది, స్నేహంతో ప్రేమలు పంచి,మరో అమ్మను కనే అమ్మ జన్మ ఎంత అద్భుతమని అది ఆడజన్మకే సాధ్యమని పేర్కొన్నారు. అన్నింటిలో తానేమీ తక్కువ కాదని నిరూపిస్తూ వ్యవసాయం నుండి వ్యోమగామి వరకు, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం, కళారంగాలకు వేదికగా మారి సమాజాన్ని చంటి పాపగా మార్చి లాలిస్తూ, పాలిస్తున్న అమ్మలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా లలు రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

రైతులకు తక్షణమే నీరు విడుదల చేయాలి

- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి

నవతెలంగాణ : వనపర్తి

వనపర్తి జిల్లా తెలుగు మండలం తెల్లరాళ్లపల్లి రైతులకు తక్షణమే నీరు విడుదల చేయాలని వనపర్తి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా రైతు సంఘం నాయకులు జమ్మలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లరాళ్లపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరమేశ్వర ఆచారి పాల్గొని మాట్లాడారు. రైతులకు చేతికి వచ్చిన వరి పంటకు కే .ఎల్ .ఐ .నీటి విడుదల చేయాలని రైతులు సుమారు 100 ఎకరాల పైన వరి నాట్లు వేసి నారు నీళ్ల ఉన్నా నీటిని విడుదల చేయకపోవడం వల్ల వరి సెల్లు మామిడి తోటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణమే స్పందించి నీటిని విడుదల చేసి వరి మామిడి తోటల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్, నరసింహ, వెంకటేష్, బాలరాజు, రమేష్, కృష్ణయ్య ఎస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి



వనపర్తి : పార్లమెంటు శాసన రిజర్వేషన్ కల్పించాల్సిందేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, గ్రామ మహిళా సమాఖ్య కార్యదర్శి కే పుష్పావతి డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి మండలం దత్తాయిపల్లి గ్రామ ఉపాధి పని క్షేత్రంలో మహిళా గ్రామ సంఘం కార్యదర్శి కే పుష్పావతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులుగ్రామ మహిళా సమాఖ్య కార్యదర్శి కే పుష్పావతి మాట్లాడారు.. దేశంలో నిత్యము మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలను అరికట్టాలన్నారు. 1909 ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా దేశంలో అమెరికా రాజధాని నడిబొడ్డున వేలాది మంది మహిళలలూ,మహిళలకు రాజకీయ హక్కు కావాలని నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాలు జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఆస్ట్రియా తదితర దేశాలకు వేగంగా విస్తరించాయన్నారు.కార్యక్రమంలో ఎస్ నాగేశ్వరి కే నారమ్మ ,ఎం బాలేశ్వరమ్మ ,యస్ మన్నెమ్మ ,టి మన్నెమ్మ పి సీతమ్మ తదితర కూలీలు పాల్గొన్నారు.

వనపర్తి : మహిళా సాధికారత కోసం పోరాటం కొనసాగించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు, కేతేపల్లి మాజీ సర్పంచ్ కళావతమ్మ, 2వ ఏఎస్ఎంల జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మహిళలకు పిలుపు నిచ్చారు. వనపర్తి కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యు) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇటీవల విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో స్టాఫ్ నర్స్ గా ఎంపికైన చిట్టెమ్మను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ ,కృష్ణవేణి,అనసూయ, జయశ్రీ, సువర్ణ, అరుణ, అమృత, సుమిత్ర, చిట్టెమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.





ఆత్మకూరు:ఆత్మకూరు బస్ స్టాప్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ కండక్టర్ జ్యోతి,ఇండియన్ రెడ్ క్రాస్ వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్,ఆర్టీసీ కార్గో నరసింహులు , మైహిముద్, మహిళా కండక్టర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : రాష్ట్రంలో దేశంలో మహిళలపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలపై ప్రతి మహిళా ఉద్యమి ంచాలని డిఎస్‌డిఓ నోషిత పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఓల్డ్ గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్డివో నోషిత మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు అధైర్య పడవద్దని అన్ని రంగాలలో మనం రాణించాలని చెప్పారు, ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మహిళలు విద్యార్థులపై దాడులు హత్యలు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు సమానంగా బతకడం కోసం ప్రయత్నం చేయాలని, మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా పథకాలు ఉన్న అవి కింది స్థాయి వరకు తీసుకువెళ్లడం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ఎస్ పద్మావతి గారు ఆర్డీవో వనపర్తి శ్రీమతి ఎస్ శారద గారు ప్రజా వైద్యశాల శ్రీమతి లక్ష్మీకుమారి మేడం గారు చర్మవ్యాధి నిపుణులు శ్రీమతి ఏ లక్ష్మి గారు జిల్లా కార్యదర్శి , సహాయ కార్యదర్శి సాయి లీల సహాయ అధ్యక్షురాలు రేణుక, కమల, కవిత, ఎస్ లక్ష్మి, సుగుణమ్మ రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు:రాష్ట్రంలోని మరియు జిల్లా మండల లోని మహి ళా సమాఖ్యలకు మంచి రోజులు రానున్నాయి, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంచి శుభవార్త తెలియజేసింది ,ముఖ్యంగా రుణాలకు వడ్డీ మాఫీ, దశలవారీగా మహిళా భవ నాల నిర్మాణం ,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు బట్టలు కుట్టుటకు మిషన్లు పంపిణీ చేసి మహిళా సంఘాల ద్వారా అట్టిబట్టలను కుట్టడం అవకాశం కల్పించడం చర్యలు తీసుకుంటున్నది. మొదటిగా దారిద్ర రేఖకు ఉన్న వారిని గుర్తించి వారిని అభివృద్ధి పరచడం కోసం ఏర్పాటుచేసిన వెలుగు ప్రాజెక్టు నుండి అంచలం



చెలుగా ఏడుగుతూ ప్రస్తుతం సెర్ప్ గా నిర్వహణ కొనసాగుతుంది..

ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రం లోని దుంపాయి కుంట లొ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాసీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు అనంతమ్మ జిల్లా నాయకులు. వెంకటేష్ రమేష్ మండల నాయకులుఅజయ్ బుచ్చన్న. లు మాటాడుతూ. ఇటీవల మణిపూర్లో మహిళల నగ్న ప్రదర్శన లాంటి దారుణ ఘటన లు జరిగిన బిజెపి ప్రధానమంత్రి అక్కడికి వెళ్లి పరామర్శించకపోవడం విడ్డూరమని విమర్శించారు. గుజరాత్లో బిల్కిస్ భానో కేసులో మహిళలను అత్యాచారం చేసిన వ్యక్తులను బెయిల్ ఇప్పిచ్చిన బిజెపి అరాచకత్వం సరికాదని విమర్శించారు .బిజెపి మతోన్మాద విధానాలను ఎండగడుతూ మహిళలపై జరుగుతున్న దాడు లకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇటి కార్యక్రమంలో ప్లాట్ల లబ్ధిదారులు తదితరులు పల్గొన్నారు.

వృద్ధ దంపతులకు సన్మానం

నవతెలంగాణ పెబ్బేరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని రెండవ వార్డులో ఇల్లు ఇల్లు తిరిగి వృద్ధ దంపతులను సామాజికవేత్త కౌన్సిలర్ అక్కమ్మ సన్మానం చేశారు. వారికి స్వీట్లు తినిపించారు.ఈ కార్యక్రమంలో రెండవ ప్రజలు పాల్గొన్నారు.



యువతపై దాడి చేసిన అహమద్‌పై కేసు నమోదు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్



నవతెలంగాణ-కందనూలు

యువతపై దాడి చేస్తున్న అహమద్‌పై కేసు నమోదు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ మండలం నంది వడ్డమాను గ్రామానికి చెందిన ఎస్.కె అహమద్ అనే యువకుడు జిల్లా కేంద్రంలోని మోటర్ వైరింగ్ రిపేర్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నాగర్‌కర్నూల్‌లోని కంప్యూటర్ కోచింగ్‌కు వస్తున్న యువతులతో పరిచయం పెంచుకొని ప్రేమ పేరుతో లొంగదీసుకుని ఇబ్బందులకు గురి చేస్తూ హింసిస్తూ అమ్మాయిలపై అఘాయిత్యాలకు ఒడిగడుతున్నాడన్నారు. యువకుడిని తక్షణమే నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసి సుమోటాగా కేసు స్వీకరించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడే జరగడం బాధాకరమన్నారు. యువకులు చదువుకోకుండా చదువుకుంటున్న అమ్మాయిలను లోపరచుకొని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తూ చివరకు దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



ప్రజా పోరాటాలకు మార్గదర్శి కిష్టన్న

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

ప్రజా పోరాటాలకు మార్గదర్శి కిష్టన్న అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ అన్నారు. కొల్లాపూర్ సీపీఐ(ఎం) కార్యాలయంలో శుక్రవారం కే.కిష్టన్న 18వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సీపీఐ(ఎం) కార్యదర్శిగా దాదాపు 20 సంవత్సరాలుగా పనిచేశారన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పోరాటాలను అణచివేసేందుకు 20 నెలల పాటు రాజమండ్రి జైల్లో కిష్టాన్నను పెట్టిందన్నారు. 20 సంవత్సరాల పాటు కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి సర్పంచ్‌గా పనిచేసి ఏ ఒక్క అవినీతి మరక లేకుండా నిలిచిన నాయకుడని అప్పట్లోనే రూ.75వేల మిగులు గ్రామపంచాయతీగా సింగోటం గ్రామాన్ని తీర్చిదిద్దాడన్నారు. ఉపాధ్యాయ రంగ అభివృద్ధి కోసం జిల్లాలో కరువులు వచ్చినప్పుడు అంబలి కేంద్రాలు నిర్వహణలో కీలక పాత్ర పోషించారన్నారు. అప్పటి నక్సలైట్లు అనేక రకాలుగా బెదిరించిన తన ప్రాణం పోయినా పార్టీ జెండాను వదిలేది లేదని వారినీ హెచ్చరించారన్నారు. అనేక ఒడిదుడుకులు వచ్చిన పార్టీ పద్ధతుల్లో చివరి వరకు కొనసాగాడన్నారు. ఆయన ఆశయ సాధనకు మండలంలో సీపీఐ(ఎం) పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎం.తారాసింగ్, మధు, సురేందర్, సతీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నల్లమల్లలో ఘాట్ రోడ్డులో వాహనాల రద్దీ

- శ్రీశైలంలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ
- మన్ననూరు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు నిలుపుదల



నవతెలంగాణ- అచ్చంపేట

మహాశివరాత్రినీ పురస్కరించుకొని శ్రీశైలం వెళ్తున్న వాహనాలతో నల్లమల్ల ప్రాంతంలోని ఘాటు రోడ్డు వాహనాలతో రద్దీగా ఉంది. సాధారణంగా రాత్రి 9గంటల నుంచి ఉదయం 6గంటలకు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను అటవీ శాఖ అధికారులు నిలుపుదల చేస్తారు. మహారాత్రి సందర్భంగా రెండు రోజులు నిబంధనలను సడలించారు. దీంతో శుక్రవారం శ్రీశైలంలో భారీగా భక్తులు పెరగడంతో చెక్‌పోస్ట్‌ల వద్ద వాహనాలు నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మన్ననూర్ చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి 9గంటల నుండి ఉదయం 6గంటల వరకు శ్రీశైలం రాకపోకలు బంద్ చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. శ్రీశైలంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. కావున శ్రీశైలం వెళ్లే భక్తులు అటవీశాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

గుండాలలో అన్నదానం ప్రారంభం..



నవతెలంగాణ- వెల్దండ

శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల సందర్భంగా శుక్రవారం భక్తులకు జియగుడా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మండలి మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్‌లు యెన్నం భూపతి రెడ్డి, ఆనంద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ కుమార్‌లు ప్రారంభించారు. గుండాల ఉత్సావాలు ముగిసే వరకు భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అంబా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, రమేష్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో పడ్లు పంపిణీ..

గుండాల బ్రహ్మోత్సవాలను ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా పండ్లు, తాగునీటి బాటిల్స్ ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పూరి రమేష్, తదితరులు ఉన్నారు.

గొరిటలో సీసీ రోడ్డు వేసిన యువకులు



తిమ్మాజిపేట : మండలంలోని గొరిటలో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మంజూరైన 10లక్షల నిధులతో యువకులు శుక్రవారం సీసీ రోడ్డు వేశారు. స్థానికంగా సీసీ రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు చేయాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడంతో నిధులు మంజూరు చేశారని ఆ నిధులతో గ్రామంలోని కాలనీలో సీసీ రోడ్డు వేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి యువకులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు దామోదర్ రెడ్డి పనులను ప్రారంభించారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఉప్పునుంతల

నిజమైన స్నేహితులంటే తోటి స్నేహితులకు ఆపద వచ్చిందంటే అరక్షణం కూడా ఆగరు వెంటనే స్పందించి సహాయం చేస్తారు. స్నేహానికి ఉన్న విలువ వెంటనే చాటుకుంటారు. జడ్పీహెచ్ఎస్ ఉప్పునుంతల 2004-2005 టెన్త్ బ్యాచ్‌కి సంబంధించిన ఉప్పునుంతల గ్రామం కొత్తరాంనగర్ జానయ్య రెండు రోజుల క్రితం కొత్తరాంనగర్ బయలుదేరుతుండగా మహాదేవ్ పూర్ గేటు దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలై అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వెల్దండ దగ్గర ఉన్న యెన్నం ఆస్పత్రిలో వైద్య సేవలు నిర్వహిస్తుండగా అక్కడే రెండు రోజుల నుండి చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని జానయ్య స్నేహితులు పి.మహేష్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, బర్ల బాలస్వామి, చిన్న జంగయ్య, బాలయ్య, సైదులు, నరేంద్ర చారి, లింగస్వామి, నాగరాజు, ఖాసీం, మణిందర్, శ్రీశైలం, సైదులు, రాజేందర్, కుర్మయ్య, చెంద్రమ్మ కలిసి మానవత్వంతో తోచినంత సహాయం చేద్దామని శుక్రవారం నిర్ణయించుకొని రూ.22వేల జమచేసి యెన్నం ఆస్పత్రికి చేరుకొని జానయ్యను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం అతని భార్యకు నగదు ఇచ్చి స్నేహితునికి ఆపద వచ్చిందంటే ఏ క్షణమైనా సహాయం చేయడానికి మేమున్నామంటూ ధైర్యం చెప్పి అతని కుటుంబాన్ని ఓదార్చిన స్నేహితులు. స్నేహితునికి అండగా ఉండి మానవత్వం చాటిన స్నేహితులకు పలువురు సోషల్ మీడియాలో కృతజ్ఞతలు తెలిపారు.

కళ్యాణం.. కమనీయం..

- కన్నుల పండుగగా చెంచు ఆదివాసీల ఆరాధ్యదైవం ఆడపడుచు భౌరమ్మ, మల్లికార్జున స్వామి దివ్య కళ్యాణం
- పెళ్లి పెద్దలుగా ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దంపతులు
- భక్తులతో కిటకిటలాడిన నల్లమల్ల లోతట్టు అటవీ ప్రాంతం భౌరాపూర్





నవతెలంగాణ-అచ్చంపేట

మహాశివరాత్రి పర్వదినాన ఆదివాసీల ఆరాధ్య దైవం ఆడపడుచు భ్రమరాంభ, మల్లికార్జున స్వామి కల్యాణాన్ని శుక్రవారం భౌరాపూర్‌లో అంగరంగ వైభవంగా ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. అమ్మాయి తరపున పెళ్లి పెద్దలుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, వారి సతీమణి అమ్రాబాద్ జడ్పీటీసీ డాక్టర్ చిక్కుడు అనురాధ వ్యవహరించారు. స్వామి వారి తరపున అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంశీచందర్ రెడ్డి, వారి సతీమణి అశ్లేష పెళ్లి పెద్దలుగా పాల్గొన్నారు. అనాదిగా వస్తున్న చెంచుల ఆచారాలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల పరిధిలోని అటవీ ప్రాంతమైన భౌరాపూర్‌లో మల్లికార్జున స్వామి, భౌరమ్మ వార్ల దివ్య కల్యాణాన్ని అత్యంత కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి చెంచు ప్రజలు సంవత్సరానికి ఒకసారి మహాశివరాత్రి పర్వదినాన భౌరాపూర్‌లో జరిగే కళ్యాణ వేడుకను చూడటానికి తండోపతండాలుగా చెంచులు వచ్చారు. ఈ సంవత్సరం సైతం రాష్ట్రంలోని నలుమూలల నుండి చెంచులతో పాటు ఇతరులు భౌరమ్మ, స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకను తిలకించడానికి వచ్చారు. భౌరాపూర్ నల్లమల్ల అటవీ ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. ఈ వేడుకను గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, చెంచులు కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో మల్లికార్జున భ్రమరాంబిక కల్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. ఉదయాన్నే చెంచు గిరిజన మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపు చేయగా ఆడమగ తేడా లేకుండా డప్పుల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేస్తూ అత్యంత సంతోషం, భక్తి శ్రద్ధలతో మల్లికార్జున స్వామి, భౌరమ్మ విగ్రహాల ఊరేగింపు చేస్తూ ఎదుర్కోళ్లు నిర్వహించారు. మంచం ముగ్గులు పోసి ఇరువర్గాల గోత్రం వారు స్వామి వారిని, అమ్మవారి వివాహ సమ్మతం అడిగి ఏకాభిప్రాయం తెలుపగా జీలకర్ర బెల్లం పెట్టి తలంబ్రాలు పోసి డప్పు చప్పుళ్లు, తప్పెట్ల మధ్య వైభవంగా వివాహం జరిపించారు. ఈ సందర్భంగా చెంచు పెద్దలు బోరాపూర్ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపాన్ని నిర్మించాలని, కోనేరు నిర్మాణం చేపట్టాలని, చెరువు పూడికతీత పనులు, స్నానాల కట్టాలని నిర్మించాలని ఎస్.టి. రిజర్వేషన్లలో ఇతరులను చేర్చవద్దని చెంచులకు పూర్తిస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అమ్మాయి తరపున పెళ్లి పెద్దగా వ్యవహరించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చెంచులు అడిగిన డిమాండ్లను అంగీకరిస్తున్నట్లు వచ్చే కళ్యాణం నాటికి శాశ్వత కళ్యాణ మండపం నిర్మాణంతో పాటు కోరిన ఇతర పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. కళ్యాణ వేడుకలో డీటీడీఓ కమలాకర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హేమలత, లింగాల ఎంపీడీవో ఆంజనేయులు, డీటీ రాముల నాయక్, చెంచు మత పెద్దలు, చెంచు ఆదివాసీ భక్తులు పాల్గొన్నారు.





తిమ్మాజిపేట : దేవునిపై నమ్మకం ఉంచి భక్తి మార్గంతో నడవలని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురిష్కరించుకొని తిమ్మాజిపేట మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. నేరాలపల్లి, మారేపల్లి, ఆవంచ గ్రామాలలో శివ పార్వతి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పనికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆవంచ గ్రామానికి దూరంగా ఉన్న బుడమల గట్టుపై ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండలం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకుడు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్, లక్ష్మీనారాయణ, మల్లయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వివేక్ రెడ్డి, అశోక్ రెడ్డి, మనోహర్, తిరుమలేష్, తదితరులు వున్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాలలో శుక్రవారం మహా శివరాత్రి వేడుకలు భక్తులు ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి శివాలయాలకు వెళ్లి అభిషేకాలు పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శివునికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : ఎమ్మెల్యే







నవతెలంగాణ- తెలకపల్లి

ప్రభుత్వాలు అందిస్తున్న సౌకర్యాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో రాణించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలో మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల ఎదుగుదలకు స్వేచ్ఛకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహలక్ష్మి, గృహ జ్యోతి లాంటి ఎన్నో రకాల సదుపాయాలను అందిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మండల పరిధిలోని పెద్దూరు, గట్టునెల్లికుదురు గ్రామాలలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న శివ పార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సుమిత్ర, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, డైరెక్టర్ వి.రాజా మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ పెన్షనరైన మహిళామణి సావిత్రమ్మను ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులు సన్మానించారు. భారతీయ జీవన జీవన విధానంలో స్త్రీ పాత్ర చాలా ఉత్కృష్టమైనదని ప్రపంచానికి భారత్ కుటుంబ వ్యవస్థ ఆదర్శవంతమైనదని, కుటుంబ వ్యవస్థకు స్త్రీ మూర్తి వెన్నెముక వంటిదని, ఏ సమాజమైనా శక్తివంతంగా మారాలంటే శక్తి రూపమైన స్త్రీ అవసరం ఎంతో ముఖ్యమని అటువంటి మహిళల ప్రాధాన్యత కలిగిన దేశం కాబట్టి అటువంటి స్త్రీ మూర్తులందరికీ మనమందరం సర్వదా రుణపడి వారి అభ్యున్నతికి తోడ్పడాలని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు వార్డెన్ చెన్నయ్య, మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, వెంకట శెట్టి, బాలస్వామి, ప్రభాకర్, శ్రీనివాసులు, బాలస్వామి రావు, కృష్ణయ్య, యశోద రెడ్డి, బాలమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో సంఘం కార్యదర్శి అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్చిన మహిళా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికిన రోజు మార్చి 8 అన్నారు. ఆకలితో చావడం కన్నా పోరాడి చావడం మేలు అనే నినాదం మహిళల్ని ఐక్యం చేసిందన్నారు. హిందూ మత నన్ను విధవరాలను చేసి గుడిలోకి రానీయకుంటే భారత రాజ్యాంగం నన్ను ప్రధానమంత్రిని చేసిందని ఇందిరాగాంధీ చెప్పిన మాటలను నిజం చేయాలంటే మనం భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. మహిళలు అనేక పోరాటాలకు ఫలితంగా 33శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్, ఆస్తిలో వాటా, శ్రామిక మహిళలకు కనీస వేతనాలు చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, నిర్భయ చట్టాలు వచ్చినా అవి కాగితాలకి పరిమితమయ్యాయని ఆమె విమర్శించారు. చట్టాలు ఉన్న కొన్ని అమలు అవుతున్న పురుషులదే పెత్తనమన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేదన్నారు. గుజరాత్, మణిపూర్లలో మహిళలని అంత దారుణంగా చంపుతుంటే బీజేపీ ప్రభుత్వం కనీసం ఖండించకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున మహిళ ఉద్యమాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా యూనియన్ నాయకురాలు శివలీల, వెంకటమ్మ, మమత, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, రజిత, మహిళ సంఘ నాయకురాలు గోవిందమ్మ, దేవమ్మ, లక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, మహిళలు పద్మ, దేవమ్మ, ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న హోలీ శాలెం చర్చిలో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పాటల పోటీలు, అగ్గిపుల్లల గేమ్, టీ గ్లాస్ గేమ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం కేకు కట్ చేసి అక్కడికి వచ్చిన మహిళలందరినీ సన్మానించారు.



అంతరిక్ష విజ్ఞానంపై అవగాహనకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం.గోవిందరాజులు

నవతెలంగాణ-కందనూలు

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) యువ విజ్ఞాన కార్యక్రమానికి (యువికా) ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం.గోవిందరాజులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు అవకాశం కల్పించారన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత, అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థులు సహ పాఠ్యాంశాలపై పట్టుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బహుమతులు పొంది ఉండాలి. ఎనిమిదో తరగతిలో కనీసం 60శాతం మార్కులు రావాలి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు, స్థానాలను బట్టి అదనపు మార్కులు కేటాయిస్తారన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో పాల్గొంటే ఐదు మార్కులు, గ్రామీణ ప్రాంత పాఠశాలల విద్యార్థికి మరో 15శాతం అదనపు అర్హత కల్పిస్తారు. మే నెలలో పది రోజుల పాటు ఎంపిక చేసిన నగరాల్లో అవగాహన తరగతులను ఇస్రో నిర్వహిస్తుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా www.isro.gov.in వెబ్‌సైట్‌లో మార్చి 20 వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతూ ఉండాలి. మార్చి 28, ఏప్రిల్ 4 తేదీల్లో వరుసగా రెండు జాబితాలు ప్రకటిస్తారని, మే 12న ఇస్రో సూచించిన కేంద్రాల వద్ద రిపోర్టు చేయాలన్నారు. మే 13న యువికా కార్యక్రమం నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులకు బస్సులు, రైళ్లలో ప్రయాణ రాయితీ కల్పిస్తారని, వసతి ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఎంపికై న విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరు కేంద్రానికి వచ్చే అవకాశం ఉందని, అహ్మదాబాద్, బెంగళూరు, షిల్లాంగ్, తిరువనంతపురం, డెహ్రాడూన్, శ్రీహరికోట, హైదరాబాద్‌లలో శిబిరాలు నిర్వహిస్తారన్నారు. అంతరిక్ష విజ్ఞానం, రాకెట్ ప్రయోగాల అంశాలపై శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పిస్తారని, ఈ అవకాశాన్ని జిల్లా విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకై జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి 9989921105 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.



శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోనే గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో శివన్నమస్మరణం మారుమోగింది. శివరాత్రి పర్వదిన పురస్కరించుకొని వెల్దండ మండలంతో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాల ప్రజలు, చుట్టుపక్కల కల్వకుర్తి, వంగూరు, తలకొండపల్లి, కడ్తల్, ఆమనగల్, మాడుగుల తదితర మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గుండంలో పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ తదితరులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతిలాల్ నాయక్, మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణ, రమేష్, పూజారులు బాలస్వామి, కృష్ణయ్య, నరహరి, సంతోష్, సురేష్, ఇన్‌స్పెక్టర్ వీణా, ఈఓ ప్రసాద్, సిబ్బంది కిషన్, తదతరులు పాల్గొన్నారు.



చల్లా వంశీచంద్‌రెడ్డిని కలిసిన.. తుమ్మలపల్లి రవినాయుడు



గట్టు : మహబూబ్‌నగర్‌లో చల్లా వంశీచంద్‌రెడ్డి స్వగృహంలో కేకేసీ రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ ఆదేశాల మేరకు మహ బూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి, యువ నాయకులు చల్లా వంశీచంద్‌రెడ్డిను జాతీయ కాం గ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల పల్లి రవినాయుడు కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పార్ల మెంట్ ఎన్నికలలో రెండు పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కేకేసీ బృందం తరపున కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరవాయి లక్ష్మన్న, రవన్న సైన్యం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని మాడవీధిలో మహాశివరాత్రి ని పురస్కరించుకుని బాట సారుల దాహార్తిని తీర్చడానికి శక్తి పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతా నంద్ పురోహిత్ ,బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా శక్తిపీఠం వ్యవస్థా పకులు శాంతానంద్ పురోహిత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం బాటసారుల దాహార్తిని తీర్చడానికి వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న సందర్భంగా శక్తిపీఠం ఆధ్వరంలో చలివేంద్రం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.


ధరూర్‌లో..


గట్టులో..

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన

ధరూర్/ గట్టు : కే.టీ. దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అలాగే వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , గట్టు మండల జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై వాల్మీకి మహర్షికి వేర్వేరుగా పూజలు నిర్వహించారు. వాల్మీకి మహర్షి ఆశీస్సులు ప్రజలపై ఉండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఆ పరమశివుని, వాల్మీకి ఆశీస్సులతో గ్రామంలో ప్రతి ఒక్కరూ ఐక్యతతో కలిసి మెలిసి గ్రామంలో అన్ని కార్యక్రమాలలో భాగస్వాములై గ్రామ అభివృద్ధిని చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, జెడ్పీటీసీలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, కన్వీనర్ బుచ్చి బాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు లవన్న, బలరాం నాయుడు, విష్ణు, లక్ష్మన్న, గోపాల్, ప్రేమ్ రాజ్, అంజి, రంగ స్వామీ, మునెప్ప, అశన్న, దొడ్డన్న, గ్రామ నాయకులు భీమన్ గౌడ్, జగన్నాథ్, దస్తగిరి గౌడ్, రాము, యల్లేష్, ఉపేంద్ర, విజయ్, రమేష్, వెంకటేష్, ఊరబావి బీమేష్, బుడ్డ నారయ్యల్ల గోవిందు, యల్ల గౌడ్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



క్రిష్ణా : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని చేగుంట శివాలయం, పార్వతీ పరమేశ్వర ఆలయంలో కాంగ్రెస్ నాయకులు వీరేంద్ర పాటిల్ దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఆలయాన్ని సందర్శించి, అర్చకులు విశేష పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ క్షీరాలింగేశ్వర మహా స్వాములు ప్రజలందరికీ మహాశివరాత్రి శుభకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన మహాశివరాత్రి వంటి పర్వదినాలు తోడ్పడతాయన్నారు. సమాజంలో నేటి పరిస్థితుల్లో, ప్రజల్లో భక్తి భావాలు పెంపొందడం హర్షణీయమని అన్నారు. మహాశివరాత్రి వేడుకలు అంతా సంతోషంగా జరుపుకొని, ఆ మహాశివుని ఆశీస్సులు పొంది సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

మరికల్ : మండల కేంద్రంలో11 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏ ఈ రవికాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరికల్ మండలంలోని వెంకటాపూర్, రాకుండా, పెద్ద చింతకుంట, వెంకటాపూర్‌లోని 33/11 కేవీ సబ్ ప్లాన్ మరమ్మతులు, పవర్ ట్రాన్స్ఫర్ ఫిట్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కారణంగా విద్యుత్ వేయడం జరుగుతుందని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దాదాపు మూడు గంటల వరకు మరికల్ మండల కేంద్రంలో 33 / 12 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లో అంతరాయం ఉంటుందని, 3 గంటలపాటు మెయింటెనెన్స్ సెట్ డౌ విద్యుత్ అధికారులు తీసుకుంటున్నందున పై మండల గ్రామాలలో విద్యుత్ అంతరాయం 3 గంటల పైగా అంతరాయం ఏర్పడుతుందని ఆయా గ్రామాల్లో ప్రజలు వ్యాపారస్తులు రైతులు, ప్రజా ప్రతినిధులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

ఎస్ఐకి ఘన సన్మానం



ఊట్కూర్ : ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా వచ్చిన బి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్.కె జలాల్ ఊట్కూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుక్కు లింగం కాంగ్రెస్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వెలుగని లైట్లు



మరికల్ : మండల కేంద్రంలోని 167 వ జాతీయ రహదారిపై మరికల్ పెట్రోల్ బంక్ సమీపం నుంచి కురువ గేరి సెంట్రల్ లైట్లు వెలుగక ఆ ప్రాంతం అంధకారంగా మారింది. ఆ ప్రాంతం నుంచి వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి నెలకొందని హనాదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, జాతీయ శాఖ అధికారులు, లైట్లు వెలుగని దగ్గర కొత్త లైట్లను ఏర్పాటు చేసి ఇబ్బందులను తొలగించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

అణిచివేతలు, హింసలపై..

పట్టిపట్టనట్లుగా ప్రభుత్వాలు

- ఎస్ఎఫ్ఐ గర్ల్స్‌రాష్ట్ర కోకన్వీనర్ మమత, ఐద్వా జిల్లా నాయకులు శ్రీలత

నారాయణపేటటౌన్ : మహిళలపై అణిచివేతలు, హింసల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ గర్ల్స్ రాష్ట్ర కో కన్వీనర్ మమత ,ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకులు శ్రీలత విమర్శించారు. జిల్లాకేంద్రంలో శుక్రవారం బాలికల సంక్షేమవసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. గ్యాస్ సిలిండర్ స్త్రీలదే అన్నట్లు,వంట చేసుకుని స్త్రీలు మాత్రమే భుజిస్తున్నారన్నట్లుగా మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ సిలిండర్ పై వంద రూపాయలు తగ్గిస్తున్నమని దేశప్రధాని నరేంద్ర


నారాయణపేటటౌన్‌లో..

మోడీ చెప్పడం ఏమిటని, మహిళలపై చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వ హ యంలో మహిళల పట్ల హత్యలు,అత్యాచారాలు, హింసలు పెరిగిపోతున్నాయని, అరికట్టాల్సిన ప్రభుత్వాలు చూస్తున్నాయే తప్పా ఏమీ చేయడంలేదని అన్నారు. గుజరాత్‌లో జరిగిన మరణహోమంలో స్త్రీలే అత్యధికంగా బలైపోయారని స్త్రీలను అత్యాచారం చేసి హింసించిన వారిని ఆర్ఎస్ఎస్ తమ కార్యాలయంలో పూల మాలలు వేసి సన్మానిస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. మణిపూర్ మహిళలపై అంతులేని హింసా కొనసాగిందని, మహిళల్ని నగ్నంగా వీధుల్లో ఊరేగించినప్పటికీ మోదీకి పల్లెత్తు మాట రాలేదన్నారు. పార్లమెంటు భవన ప్రారంభానికి, రామాయలయంలో రాముని ప్రాణప్రతిష్టకు రాష్ట్రపతి ద్రౌపధి ముర్మును ఆహ్వానించకుండా అవమాన పరిచారన్నారు. స్త్రీలపై అంతులేని వివక్షత చూయించారని విమర్శించారు. దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న మహిళ రెజ్లింగ్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ పార్లమెంటు సభ్యుడు బ్రిజేష్ మిశ్రాపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 20 ఏళ్ల బాలికపై అత్రాస్లో అత్యాచారం జరిగితే బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసులే నేరస్తులను కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు.స్త్రీ పురుష సమానత్వం సాధించిన సమాజమే అత్యున్న తమైన సమాజమని తెలిపారు. అట్లాంటి సమాజం కోసం నవ యువత నడుం భిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకులు స్రవంతి, కవిత ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోలీసులకు సన్మానం..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారాయణపేట సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీసులను నారాయణపేట పోలీస్ స్టేషన్లో పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్‌ఎస్సై కృష్ణదేవ్ ఆధ్వర్యంలో శుక్రవారం దామరగిద్ద ఎస్సై వసంత, మహిళా కానిస్టేబుల్స్ అనిత,వెంకటేశ్వరమ్మలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బంది తమ కుటుంబాన్ని పిల్లల్ని చూసుకుంటూ తమతమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించడం ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగాలు చేసే మహిళలు తమ పిల్లల భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దుకోవడంలో ఖచ్చితమైన అవగాహన, ప్రణాళిక కలిగి ఉంటారని తెలిపారు. పోలీస్ శాఖలో మగవారితో సమానంగా మహిళ పోలీసులు నిరంతరం అన్ని రకాల విధులు నిర్వర్తిస్తూ ధైర్యంగా ప్రజలకు సేవ చేయడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారనిఅన్నారు. మహిళా పోలీసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్స్ హనుమంతు, శివ, యాదయ్య హోంగార్డ్ ఆఫీసర్స్ రఘు, శ్రీనివాసులు, ఖలీల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రాణించాలి..


నారాయణపేటటౌన్‌లో..

కోస్గి : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లు, కార్మికుల సమక్షంలో కేకును కట్ చేశారు. అనంతరం మహిళా కార్మికులకు శాలువాలతో సన్మానించి స్వీట్‌లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, రాజకీయ ,వ్యాపార రంగాల్లో కూడా పాల్గొని వృద్ధి సాధించాలని అన్నారు. అప్పుడే లో సమాజంలో మార్పులు చోటుచేసుకుని దేశం అత్యున్నత స్థాయికి ఎదగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, కౌన్సిలర్లు బాలేష్, ఇ ద్రిస్,భానునాయక్, నాయకులు కోడిగంటి హరి తదితరులు ఉన్నారు.

మహిళలను ముందంజలో ఉంచాలి..

గట్టు: మండలంలోని మాచర్లలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న మహిళా కూలీలతో మాచర్ల గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీ. నరసింహులు జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ మహిళా మూర్తులను ఆర్థిక, సామాజిక, రాజకీయ, ఉద్యోగ , సంస్థ పరంగా అ యినా మహిళలను ముందంజలో ఉంచాలన్నారు. మహిళ తల్లిగా, చెల్లిగా, అక్కగా, చిన్నమ్మ, పెద్దమ్మ తదితర రూపా లలో సృష్టికి మూలంగా స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమైందని అన్నారు.అలాంటి వారిని సమాజంలో స్త్రీలను గౌరవించాలని,స్త్రీలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజించబడతారనే దానికి నిదర్శనంగా ఉండాలని అన్నారు.మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు,దాడులు అరికట్టాలన్నారు. మహిళలు వ్యవ సాయ అనుబంధ రంగాలలో పనిచేసే దేశానికి 90శాతం ఆదాయాన్ని సమకూర్చే మహిళామూర్తులను శ్రమ దోపిడీకి, పని ఒత్తిడీ ఉంచరాదని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వాములుగా చేస్తూ ఆర్థికపరంగా మహిళలు ఎదిగే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. కూలీలకు ఒక రోజు వేతనం రూ. 850లు చెల్లించేవిధంగా ఉండాలని, గర్భిణులకు ప్రసవ వేదన పథకం కింద నెలకు పదివేల చొప్పున ఆరు నెలలకు కలిపి రూ.60 వేలు ప్రభుత్వం చెల్లించేవిధంగా ఉండాలని పేర్కొన్నారు. కూలీలకు మెరుగైన వైద్యం , కూలీలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. మైనర్ బాలికలకు పెళ్లిళ్ల చేయరాదని, పిల్లలను బాగా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మహిళ కూలీలు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య , గ్రామ సంఘం అధ్యక్షురాలు శృతి, పారిశుద్ధ్య కార్మికులు, వాగుల ఈదమ్మ , జీ. రజిత పల్లె జయమ్మ , వై. భాగ్యమ్మ , బొడ్డు గోపాల్ , కే ఆదాం, రాజు,కే స్వామి , ఏ ఆనంద్, హనుమంతు , వీరేష్ ,శివ రాజు, భాస్కర్,వై. చెన్నయ్య ,జీ. శివ పాల్గొన్నారు.

అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి..

అలంపూర్ : దోపిడీ, పీడనలకు స్త్రీ, పురుష అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సమ సమాజ సేవా ట్రస్ట్ సభ్యులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సమ సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుదేవ్ స్కూల్‌లో ట్రస్టు ప్రధాన కార్యదర్శి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల హాస్టల్ వార్డెన్ షరీఫకు శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ పని ప్రదేశంలో మెరుగైన సౌకర్యాల కోసం, వేతనాల పెంపుకోసం, దీర్ఘకాలిక పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ 1857మార్చి 8న న్యూయార్క్ నగరంలో జరిగిన పోరాట ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు.1910 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుందని నేటికీ మహిళల పట్ల లైంగిక వేధింపులు, అవమానాలు జరుగుతున్నాయని, పురుషులతో పాటు సమానంగా వేతనాలు మహిళకు ఇవ్వడం లేదని, మహిళలకు అమలు చేస్తామన్న 33 శాతం రిజర్వేషను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమ సమాజ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఏమేలమ్మ, డైరెక్టర్లు రమేష్, జాన్సన్ రాజు, అశన్న బాబు తదితరులు పాల్గొన్నారు.


గట్టులో..


కోస్గిలో..


అలంపూర్‌లో..

ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో శివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో కలెక్టర్ బీఎం సంతోష్, ఎమ్మెల్యే విజయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు శివ స్వాములు ఆకాశంలోకి జ్యోతిని వదిలిన అనంతరం శివమాల వితరణ చేశారు. తెల్లవారుజామున జోగులాంబ బాలబ్రహ్మేశ్వరులకు కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ కార్యక్రమాన్ని యాత్రికులు తిలకించారు. ఆలయానికి వచ్చిన యాత్రికులకు ఆలయ అధికారులు, ఆయాసేవా సంస్థల ప్రతినిధులు అల్పాహారంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్య నిర్వాహణాధికారి పురేంద్రర్ కుమార్, ఆలయం కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు పర్యవేక్షించారు.

పరమశివుని దర్శించుకున్న ఎమ్మెల్యే..

ధరూర్ : గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయం దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పరమ శివుని ఆశీస్సులను పొందారు. ఈ సందర్భ ంగా


అలంపూర్‌లో..

ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన మాఘమాసంలో శివ స్వాములు దీక్షలు పొంది 41 రోజులపాటు కఠినమైన దీక్షను నిర్వహించి మహాశివరాత్రి రోజు శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారని, పవిత్రమైన శివరాత్రి రోజు ప్రతి ఒక్కరూ ఇంటిలో శివనామస్మరణ చేస్తూ ఉపవాసం నిర్వహించి రాత్రి జాగారం చేస్తున్నట్లు పేర్కొన్నారు.శివుని ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు అన్ని విధాలుగా దినదినాభివృద్ధి చెందాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళ జీవించాలని మన స్ఫూర్తిగా స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, బీఆర్ఎస్ నాయకులు హనుమంతు, యుగంధర్ గౌడ్, టీచర్ గోవిందు, నాయకులు, కార్యకర్తలు,యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి..

నర్వ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో భక్తులతో ఆలయాలన్నీ సందడిగా కనిపించాయి. అదేవిధంగా భజన కార్యక్రమాలు జాగారం చేశారు. శనివారం ఆయా గ్రామాల్లోని శివాలయాలలో శివపార్వతుల కళ్యాణం, తదితర పూజ కార్యక్రమాలతోపాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


ధరూర్‌లో..

ఉద్యోగుల నిరసన



జోగులాంబ గద్వాల : ఉద్యోగులు ఏసీ గదుల్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారని నిర్లక్ష్యంగా మాట్లాడిన హరీష్ రావు మాటలని ఖండిస్తు శుక్రవారం ఉద్యోగులు గద్వాల జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగి తన యావత్ జీవితాన్ని ప్రజాసేవలో అంకితం చేస్తాడని, ఉద్యోగిగా గా మారడానికి అనేక పరీక్షలు ఎదుర్కొని ఉద్యోగాన్ని సాధిస్తాడని పేర్కొన్నారు. అయినప్పటికీ వివిధ రాజకీయ పార్టీలు ఉద్యోగులను చులకన భావంతో చూడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరే రాజకీయ నాయకుడు ఈ విధంగా ఉద్యోగుల పైన నిర్లక్ష్యంగా మాట్లాడం క్షమించదగింది కాదని అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతులు, ఉద్యోగులు దేశానికి వెన్నెముక లాంటివారని విడదీసి పరిపాలించాలనుకోవడం మూర్ఖత్వం అన్నారు. తక్షణమే తన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి సాతర్ల రఘు, భరత్ కుమార్,ముస్తాక్ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు యూనిస్ పాషా, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, శ్రీ హరి,శంకర్ నాయక్, సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, టీటీయూ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న పాల్గొన్నారు.

నేటినుంచి రాజకీయ శిక్షణ తరగతులు

మక్తల్ : మక్తల్ నియోజకవర్గం భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రాజకీయ శిక్షణ తరగతులు శని,ఆదివారాల్లో రెండు రోజులు పాటు కోంకనోనిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు నియోజవర్గ కార్యదర్శి ఎ.అబ్రహం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నరసింహ , జిల్లా కార్యదర్శి కె విజయ రాములు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యే శిక్షణ తరగతులకు నాయకులు హాజరు కావాలని కోరారు.